ఆకాశవాణి : : హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 14.05.2024 సమయం: 13-10 గంటలు

ముఖ్యాంశాలు

1. చివరి విడత లోక్ సభ ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేసే గడువు ఈ సాయంత్రంతో ముగుస్తుంది. బీజేపీ సీనియర్ నాయకుడు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు వారణాశి లోక్ సభ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు.
2. రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ బలీయమైన శక్తిగా ఎదుగుతోందని ఆ పార్టీ సీనియర్ నాయకులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ అన్నారు.
3. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు.
4. నిన్నటి ఎన్నికలతో బీఆర్ఎస్ పార్టీ బీజేపీ పార్టీల లోపాయకార ఒప్పందం బహిర్గతమైందని వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆరోపించారు.

NOMINATIONS:

ఏడవది, చివరి విడత లోక్ సభ ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేసే గడువు ఈ సాయంత్రంతో ముగుస్తుంది. ఏడు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో 57 లోక్సభ స్థానాలకు ఈ విడతలో ఎన్నికలు జరుగుతాయి. ఉత్తర ప్రదేశ్, పంజాబ్ లలో 13 స్థానాల చొప్పున, పశ్చిమ బెంగాల్ 9, బీహార్ 8, ఒడిశా 6, హిమాచల్ ప్రదేశ్ 4, జార్ఖండ్ 3, కేంద్రపాలిత ప్రాంతం చండీగడ్ లో ఒక స్థానానికి ఈ విడతలో ఎన్నికలు జరుగుతాయి. రేపు నామినేషన్లు పరిశీలిస్తారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ఈ శుక్రవారంతో ముగుస్తుంది. జూన్ 1న ఎన్నికలు జరుగుతాయి. కాగా, బిజెపి సీనియర్ నాయకుడూ, ప్రధానమంత్రి నరేంద్రమోది వారణాసి నియోజకవర్గం నుంచి ఈరోజు తమ నామినేషన్ దాఖలు చేశారు.

NSD

BJP LAXMAN

లోక్ సభ నాల్గో దశ పోలింగు BJP కి సానుకూలంగా ఉందనీ, ఆ పార్టీ రాష్ట్ర నాయకులు భావిస్తున్నారు. రాజ్యసభ సభ్యులు Dr K లక్ష్మణ్ హైదరాబాద్ ఈ ఉదయం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రంలో BJP బలీయమైన శక్తిగా ఎదుగుతోందని అన్నారు. నాల్గోదశ పోలింగు లో కూడా తమ పార్టీకి పూర్తి స్థాయి మద్దతు లభించినట్లు భావిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేల విడిచి సాము చేశారని, దీన్ని ప్రజలు నమ్మలేదని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎలా అమలు చేయాలో స్పష్టత లేదనీ, అప్పులు తెస్తే తప్ప ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్తితి ఉందనీ ఆరోపించారు. నీరు, విద్యుత్ కొరతను తీవ్ర స్థాయిలో ప్రజలు చవి చూశారని, ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఒక్క చర్యా తీసుకోలేదనీ ఆరోపించారు.

MSL

TS POLING LEAD

రాష్ట్రంలోని 17 లోక సభ స్థానాలకు, కంటోన్మెంట్ శాసన సభ ఉప ఎన్నికకు ....నిన్న జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో పోలింగ్ శాతం బాగానే నమోదైందని.... తుది

ఓటింగ్ శాతం ఎంత అనేది ఈరోజు వెల్లడిస్తామని తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి వికాస్రాజ్ తెలిపారు. ఎన్నికల సంఘం అధికారుల అంచనా ప్రకారం రాష్ట్రంలో దాదాపు 64.93 శాతం ఓటింగ్ నమోదైంది. భువన గిరి లోక్సభ నియోజకవర్గంలో అత్యధికంగా 76.47 శాతం పోలింగ్ నమోదు కాగా, హైదరాబాద్లో అత్యల్పంగా 47.08 శాతం నమోదైంది. సికింద్రాబాద్లో కూడా 48.11 శాతం నమోదైంది. ఉప ఎన్నిక జరిగిన సికింద్రాబాద్ కంటోన్మెంట్లోని ఏకైక అసెంబ్లీ నియోజకవర్గానికి 50.34 శాతం పోలింగ్ నమోదైంది.

MSL

POLING NLG

నల్లగొండ పార్లమెంట్ స్థానానికి నిన్న జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 2019 సార్వత్రిక ఎన్నికలతో పోలిస్తే పోలింగ్ శాతం స్వల్పంగా తగ్గింది. 2019లో 74.15 శాతం పోలింగ్ నమోదవగా ఈ ఎన్నికలలో 73.95 శాతం పోలింగ్ నమోదయ్యింది. నల్లగొండ నియోజకవర్గంలో మొత్తం 17 లక్షల 26 వేల 204 మంది ఓటర్లు ఉండగా...12లక్షల 76వేల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

PTC NLG

POLING WGL

వరంగల్ లోక్సభ ఎన్నికల పోలింగ్ నిన్న ప్రశాంతంగా ముగిసింది. వరంగల్ లోక్సభ పరిధిలో 67 .49 శాతం పోలింగ్ నమోదయింది. 2019 ఎన్నికలతో పోలిస్తే ౩.80% ఎక్కువ పోలింగ్ నమోదయింది. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అత్యధికంగా 78.54% పోలింగ్ నమోదు కాగా, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో అత్యల్పంగా 50.27% పోలింగ్ నమోదయింది.

PTC WGL

POLING WGL BNG

జనగామ జిల్లా పరిధిలోని మూడు నియోజక వర్గాలలో నిన్న వరంగల్ ,భువనగిరి పార్లమెంట్ స్థానాలకు జరిగిన ఎన్నికలలో జిల్లా వ్యాప్తంగా 74.86 శాతం సగటు పోలింగ్ నమోదయింది. జనగామ జిల్లాలో జనగామ నియోజకవర్గం భువనగిరి పార్లమెంటు పరిధిలో అదేవిధంగా స్టేషన్ ఘన్పూర్ పాలకుర్తి నియోజకవర్గం వరంగల్ ఎస్సీ పార్లమెంట్ పరిధిలో

ఉన్నాయి. జిల్లాలోని మూడు నియోజకవర్గాల ఓటర్లు 2019 లోక్ సభ ఎన్నికలతో పోలిస్తే ఈసారి 6.6% ఎక్కువగా పోలింగ్ లో పాల్గొన్నారు.

PTC JNG

POLING CHEVELLA

ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లతో కూడిన చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిన్న 55.45 శాతం పోలింగ్ నమోదైంది. అత్యధికంగా చేవెళ్ల అసెంబ్లీ పరిధిలో 71.09 శాతం, సెటిలర్లు అధికంగా నివసిస్తున్న శేరిలింగంపల్లి సెగ్మెంట్ పరిధిలో అత్యల్పంగా 43.11 శాతానికే పరిమితమైంది.

PTC RRD

POLING ADB

ఆదిలాబాద్ లోక్ సభ స్థానానికి నిన్న జరిగిన పోలింగ్ లో 71.16 శాతం పోలింగ్ నమోదయిందని అధికారులు తెలిపారు. పోలింగ్ అనంతరం ఈవీఎం లను నిర్మల్ లోని ఎన్ టి ఆర్ స్టేడియం లో భద్రపరిచారు. జిల్లా ఎన్నికల అధికారి ఆశీష్ సంగ్వాన్ ఈ వి ఎం లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ లనునిన్న రాత్రి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

PTC NRML

POLING BDKTDM

కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు మధ్య కొత్తగూడెం జిల్లాలో లోక్సభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. కొత్తగూడెం జిల్లావ్యాప్తంగా 69.83 శాతం పోలింగ్ నమోదైంది.

PTC Bhadradri Kothagudem

POLING ZAHERABAD

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి నిన్న జరిగిన ఎన్నికల్లో 74.54% శాతం పోలింగ్ నమోదయిందని అధికారులు తెలిపారు.

PTC SANGAREDDY

TUMMALA ON CROP LOSS

ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంటలు, పండ్లు, కూరగాయల తోటలకు జరిగిన నష్టాలను అంచనా వేసి ప్రభుత్వానికి వెంటనే నివేదిక పంపాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులను ఆదేశించారు. మార్కెట్‌కు తీసుకువచ్చిన ధాన్యం తడవకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

DESK

DHANYAM KONUGOLU RJSRCL

ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యం నిలువలను బాయిల్డ్ మిల్లుకు తరలించాలని కామారెడ్డి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అధికారులను ఆదేశించారు. ఈ రోజు ఆయన కలెక్టరేట్ లో వరికుప్పల రక్షణ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వరికుప్పలు పడి ఉన్నందున లారీలను తప్పనిసరిగా అన్ లోడు చేసుకోవాలని రైస్ మిల్లుల యజమానులకు సూచించారు.

PTC RJ SRCL

DHANYAM KONUGOLU MOSAM

ఆసిఫాబాద్ జిల్లాలోని దహేగాం మండల కేంద్రంలోని వరి కొనుగోలు కేంద్రం లో తూకంలో మోసం చేస్తున్నారని రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. 40 కిలోల బస్తాకు కిలో తరుగు తీయాల్సింది అధికారులు రెండున్నర కిలోల వరకు తక్కువగా తూకం వేస్తున్నారని గుర్తించిన రైతులు ధర్నా నిర్వహిస్తున్నారు.

PTC ASFBD

WNP MLA PRESS MEET

నిన్న జరిగిన లోక్ సభ ఎన్నికలలో బీఆర్ఎస్ బీజేపీ పార్టీల లోపాయకార ఒప్పందం బహిర్గతమైందని వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆరోపించారు. ఈరోజు ఆయన వనపర్తి లో విలేకరులతో మాట్లాడుతూ ....పోలింగ్ బోత్ ల లోని బీఆర్ఎస్ పార్టీ ఏజెంట్ లు ఉదయం తొమ్మిదిన్నర గంటల తరువాత ఎక్కడి వెళ్లారో ప్రజలకు

సమాధానం చెప్పాలి డిమాండ్ చేసారు. కుళ్ళు కుతంత్రాల తో కూడిన రాజకీయాలు స్వస్తి చెప్పాలని ఆ పార్టీలకు ఆయన హితవు పలికారు. అసెంబ్లీ ఎన్నికలో వచ్చిన ఫలితాలే పునరావృతం అవుతాయనీ మేఘారెడ్డి ధీమా వ్యక్తం చేసారు.

PTC WNP

KISHAN REDDY ON VOTERS LIST

రాష్ట్రంలో అర్బన్ ఏరియాలోని ఓటర్ లిస్టును సంస్కరించాల్సిన అవసరముందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇక ముందు జరిగే ఎన్నికల లోగా ఈ ప్రక్రియ చేపట్టాలని ఆయన చెప్పారు. హైదరాబాద్ లో బీజేపీ కార్యాలయంలో నిన్న జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... ఓటర్ల లిస్టు లో చనిపోయిన వారి పేర్లను తొలగించాలని ఫిర్యాదులు చేసినా తొలగించడం లేదని చెప్పారు. ఓటర్ లిస్టులలో అవకతవకల గురించి మున్సిపల్ అధికారులకు లేఖ రాసినా పట్టించుకోలేదని... అందువల్ల తన ఇంట్లో వారే పేరు పేరు పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేయాల్సి వచ్చిందని మంత్రి వివరించారు.

DESK